ప్రజాశక్తి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కోటిన్నరతో జెడ్‌పి మిగులు బడ్జెట్

- వరికపూడిశెల అనుమతికి కృషి చేయాలని తీర్మానం
- కల్తీ విత్తనాలపై త్వరలో ప్రత్యేక సమావేశం
- సభ్యులకు ఎటిఆర్ నివేదికలు ఇవ్వాలని గుంటూరు కలెక్టర్ ఆదేశం
- కళాతపస్వి విశ్వనాథ్‌కు సంతాపం
- సర్వసభ్య సమావేశం తీరూ తెన్ను

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.1.50 కోట్ల మిగులు బడ్జెట్‌ను శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం ఆమోదించింది. సమావేశానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అధ్యక్షత వహించారు. బడ్జెట్‌కు సంబంధించి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా

అంచనా బడ్జెట్ రాబడులు క్రింద రూ. 1154.47 కోట్లు కాగా ఖర్చు రూ.1152.96 కోట్లుగా ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. మిగులు రూ.1.50 కోట్లుగా ఉన్నట్టు జిల్లా పరిషత్ గణాంక శాఖ అధికారి వెల్లడించారు. ఈమేరకు సభ్యులు ఆమోదం కోసం ప్రతిపాదించగా మూజువాణి చర్చతో ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మొదటి స్టాండింగ్ కమిటీలో అమోదించిన 2022-23 సంవత్సరానికి సవరణ బడ్జెట్ రాబడులు రూ.1098.24 కోట్లు, ఖర్చు రూ.1096.97 కోట్లుగా ప్రతిపాదించారు. ఇందులో మిగులు రూ.1.27 కోట్లుగా చూపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ అభివృద్ధే లక్ష్యంగా జిల్లాలో వివిధ గ్రామాల్లో 117 పనులను రూ.6.37 కోట్లతో చేపట్టామన్నారు. జెడ్‌పిటిసిలు తెలిపిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో రూ . 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిన వెంటనే మరిన్ని నిధులు అందిస్తామన్నారు. శివరాత్రి

2 లో

మాట్లాడుతున్న లక్ష్మణరావు

రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

5లో

బంగారం మాయం కేసులో ఇద్దరు అరెస్టు

2లో

జడ్‌పిటిసిలు, ఎంపిపిల గోడు

వీక్షణం

2లో

జై కిసాన్ కోల్డ్ స్టోరేజ్
మేడికొండూరు ఈద్గా ఎదురు, గుంటూరుజిల్లా.
ప్రారంభోత్సవం : ది.05-02-2023 ఆదివారం ఉదయం గం. 9-09 ని॥లకు
ప్రారంభకులు : గౌ॥ శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారు
శాసనమండలి సభ్యులు, గుంటూరు-విజయవాడ.
విశిష్ట అతిథి : గౌ॥ శ్రీ పాశం రామారావు గారు
జిల్లా కార్యదర్శి : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), గుంటూరు.
ముఖ్య అతిథులు :
శ్రీ కుందన్‌లాల్, DGM & Regional Head, Union Bank of India
శ్రీ యం.శ్రీధర్, AGM & MLP Head, Union Bank of India
శ్రీ షేక్ అబ్దుల్ ఖాదర్ వలి, Senior Manager, Old Guntur, Union Bank of India
ఆహ్వానించువారు
పాములపాటి రామకృష్ణ - విజయలక్ష్మి
జై కిసాన్ లాజిస్టిక్స్ ప్రై. లిమిటెడ్.
రైతులందరూ తప్పక విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదం చేయకోరుచున్నాము.

అరుణాంజలి
ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు భౌతికంగా మా నుండి దూరమైనప్పటికీ, మీ ఆదర్శాల వారసత్వాన్ని కొనసాగిస్తామని, మీరు చూపిన బాటలో పయనిస్తామని తెలుపుతూ... అశ్రునయనాలతో అరుణాంజలి.

కామ్రేడ్ బూరగ సరస్వతి గారు
ఐద్వా నాయకురాలు
భర్త బూరగ వెంకటేశ్వర్లు
కుమారుడు : బూరగ కృష్ణ కేశవ్
కుమార్తె - అల్లుడు
బూరగ సూర్యలక్ష్మి - కిషోర్
తల్లి: పెనుమాల కోటేశ్వరమ్మ
బావ - అక్క
బూరగ రామయ్య - సామ్రాజ్యం (లేటు)
కుమారులు - కోడళ్ళు
బూరగ శ్రీనివాసరావు - ధనలక్ష్మి
బూరగ శ్రీరామ్ - ప్రసన్న
కుమార్తె - అల్లుడు
సిహెచ్.శ్రీదేవి - ఆదినారాయణ
అక్క - బావ
నడవ వెంకటరత్నం - గురవయ్య (లేటు)
చెల్లి - మరిది
బూరగ పద్మావతి - జయరావు
అన్నయ్య -వదిన
పెనుమాల ప్రభాకర్ - శ్రీదేవి
అక్క కుమార్తెలు :
జరపల జయశ్రీ - జరపల సాంబశివరావు
నడవ నళిని - నడవ నారాయణ
నడవ అలేఖ్య
చెల్లెలు కుమార్తెలు :
బూరగ హరిచందన - నిఖితాంజలి
మనవలు - మనవరాలు
రిత్విక్ సాయి, పార్థివ్ సాయి, శ్రీ గుహన్,
సంస్మరణ సభ : ది.05-02-2023 ఆదివారం తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోని మా స్వగృహమునందు జరుగును. ముఖ్య ప్రసంగం : వి.శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

బంగారం మాయం కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

యూనియన్ బ్యాంక్‌లో బంగారం మాయమైన కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. బ్యాంకు మేనేజర్ డి.రాంబాబు నాయక్, గోల్డ్ అప్రైజర్ ఇమిడిసెట్టి సంపత్ కుమార్‌లను సత్తెనపల్లి రూరల్ సిఐ రామిశెట్టి ఉమేష్ అరెస్టు చేసారు. వీరివద్ద నుండి రూ. 30 లక్షలు విలువైన 650 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను శనివారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ ఉమేష్ తెలిపారు.

మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ సెలవురోజుల్లో తరగతులు నిర్వహించకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. శనివారం స్థానిక పాతబస్టాండ్ వద్ద గల పరీక్షా భవన్‌లో బాలల హక్కుల చట్టాలపై జిల్లాలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థుల హక్కులకు సంబంధించిన ఉల్లంఘనలు జరుగుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి పాఠశాలల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి అందచేస్తామన్నారు. నిబంధనల ప్రకారం రెండో శనివారం, ఆదివారం, వివిధ పండుగ రోజుల్లో సెలవు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సెలవు రోజుల్లో ప్రత్యేక శిక్షణా తరగతుల పేరుతో ఒత్తిడికి గురి చేస్తుంటే తల్లిదండ్రులు కమిషన్ దీష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆటలు ఆడించేలా చర్యలు చేపట్టాలని, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వెలుతురు లేని ప్రదేశంలో తరగతులు నిర్వహించరాదన్నారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులోకి తేవాలన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగితే కమిషన్ యుద్ధప్రాతిపదికన స్పందిస్తుందని అన్నారు. డిఇఒ పి.శైలజ, ఎపిసి జి.విజయలక్ష్మి, ఉప విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ దరఖాస్తులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జెసి రాజకుమారి

జిల్లాలో రెవెన్యూ సేవల దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే తహశీల్దార్లు, సర్వేయర్లు, క్షేత్రస్థాయి ఉద్యోగులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి హెచ్చరించారు. శనివారం కలక్టరేట్ నుండి జెసి జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్ డీఓ, తహశీల్దార్లు, సర్వేయర్లు, విఆరోఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా భూముల రీ సర్వే, క్షేత్ర స్థాయి భూ రికార్డుల స్వచ్ఛీకరణ, మ్యూటేషన్లు, సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారంపై జెసి సమీక్షించి, ఆశించిన స్థాయిలో దరఖాస్తులు పరిష్కరించడంలో వెనుకబడిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోని అధికారులపై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. సమగ్ర భూసర్వేకి సంబంధించి భూ యజమానుల వివరాలను తప్పులు లేకుండా సక్రమంగా నిర్దేశిత ప్రొఫార్మాలలో నమోదు చేసేలా తహశీల్దారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ల దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయంలో ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయి భూ రికార్డుల స్వచ్ఛీకరణలో గ్రామాల్లోని భూముల పూర్తి వివరాలు విఆరోఓ, సర్వేయరు సక్రమంగా రికార్డులలో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో శ్మశాన వాటికల భూముల వివరాలను అందించాలని, శ్మశాన వాటికలు లేని గ్రామాలకు వెంటనే స్థలాల సేకరణను చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో డీఆర్ఓ కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి పాల్గొన్నారు.

జడ్‌పిటిసిలు, ఎంపిపిల గోడు

వీక్షణం

మూడు నెలలకు ఒక సారి జరిగే ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మూడు జిల్లాలకు చెందిన అధికారులు బాధ్యతగా హాజరుకావడం లేదు. ఉమ్మడి జిల్లాకు చెందని ప్రజా ప్రతినిధులు, మంత్రులు, వివిధ శాఖల అధికారులు తరచూ గైర్హాజరు అవుతున్నారు. గత ఏడాది ఏప్రిల్ 4న కొత్త జిల్లాలు ఆవిర్భవించాయి. వివిధ శాఖలను జిల్లాల వారీగా విభజించారు. జిల్లా పరిషత్‌లను విభజించలేదు. యథాతథంగా కొనసాగిస్తున్నారు. దీంతో మూడు నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సమావేశాలకు మూడు జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉంది. అలాగే మూడు జిల్లాల కలెక్టర్లు ఈసమావేశానికి హాజరు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు జరిగిన నాలుగు సమావేశాలకు ఒక్కసారి కూడా ముగ్గురు కలెక్టర్లు హాజరు కాలేదు. ముగ్గురిలో ఒక కలెక్టరు, ఒక జెసి మాత్రమే వస్తున్నారు. శనివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టర్ హాజరుకాకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు సమస్యలపై మాట్లాడేందుకు కనీసం జిల్లా కలెక్టరు కూడా రాకపోతే ఎలా అని ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రశ్నించారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ, పొడిగింపునకు పర్చూరు మండలంలో ఇంత వరకు భూ సేకరణ ప్రారంభం కాలేదు. ఈ అంశంపై స్పందించాల్సిన బాపట్ల కలెక్టరు సమావేశానికి హాజరుకాకపోవడంపై లక్ష్మణరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు హాజరుకాకపోవడంతో బాపట్ల జిల్లా నుంచి జెసితో పాటు వివిధ శాఖల అధికారులు హాజరుకాలేదు. ఆయా శాఖల నుంచి దిగువ స్థాయి అధికారులు వచ్చి మొక్కుబడిగా సమాధానం చెప్పారు. మేం ఈ అంశాన్ని మా శాఖ అధికారికి తెలియజేసి మీకు నివేదిక ఇస్తామని చైర్‌పర్సన్‌కు సమాధానం ఇచ్చారు. క్షేత్రస్థాయి ప్రజా ప్రతినిధులు అయిన జెడ్‌పిటిసి, ఎంపిపిలు జిల్లా అధికారులకు తమ సమస్యలను విన్నవించేందుకు ఉన్న ఏకైక వేదిక జిల్లా పరిషత్ సమావేశం. ఈ సమావేశానికి మంత్రులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టర్లు తరచూ గైర్హాజరు కావడంపై జెడ్‌పిటిసిలు,ఎంపిపిలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్‌లో ఒకే సమస్యను పలు మార్లు ప్రస్తావించినా అధికారులు పట్టించుకోవడంలేదని కూడా పలువురు జెడ్‌పిటిసిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయిలో జరిగే ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం, ఇతర సభలకు ప్రొటోకాల్ పాటించడంలేదన్న విమర్శలు ప్రబలంగా విన్పిస్తున్నాయి. చేబ్రోలులో ఇటీవల శివరాత్రి తిరునాళ్ల సన్నాహక సమావేశంలో జెడ్‌పి వైస్ చైర్మన్ బత్తుల అనూరాధకు దేవాదాయశాఖ అధికారులు పిలవలేదు. అదేమేంటే ఎమ్మెల్యే రోశయ్య తమకు చెప్పలేదని ఎగ్జిక్యూటివ్ అధికారి సమాధానం ఇచ్చారని అనూరాధ వాపోయారు. చెరుకుపల్లి మండలంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీకి తనకు ఆహ్వానం లేదని జెడ్‌పిటిసి పావని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో సమస్యలను ప్రస్తావించినా 90 శాతం పరిష్కారానికి నోచుకోవడంలేదని అమరావతి ఎంపిపి హనుమంతరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. జెడ్‌పిటిసిల ప్రతిపాదనల మేరకు మండలాలకు రూ.10 నుంచి రూ.20 లక్షల వరకు నిధుల కేటాయిస్తూ తాను చేసిన సిఫార్సులను జెడ్‌పి సిఈవో శ్రీనివాసరెడ్డి 35 రోజులు తన వద్ద పెండింగ్‌లో పెట్టుకున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో జెడ్‌పిటిసిల ఎదుట వాపోవడం కొసమెరుపు. **(ఎ.వి.డి.శర్మ)**

కోటిన్నరతో జెడ్‌పి మిగులు బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

కళా తపస్వి విశ్వనాథ్‌కు సంతాపం తెలుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పర్వదినం సందర్భంగా కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్ళ రాష్ట్ర ప్రభుత్వం పండుగకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడుదల రజని, నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వినతి మేరకు జిల్లా ప్రజా పరిషత్ నుంచి రూ. 60 లక్షలు నిధులు అందించటం జరిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 36,000 మంది విద్యార్దులకు రూ.61 లక్షల ఖర్చుతో స్టడీ మెటీరీయల్ అందించామని, పాఠశాలలో పదవ తరగతి స్టడీ తరగతులకు హాజరయ్యే విద్యార్ధులకు ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి అల్పహారంను అందించనున్నామన్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా మంచినీటి కొరత ఉన్న గ్రామాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాదనలు అందించితే పరిశీలించి నిధులు మంజూరు చేస్తామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నుంచి అటవీ శాఖ భూములకు సాంకేతిక అనుమతుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా పరిషత్‌కు చెందిన ఆస్తుల పరిరక్షణతో పాటు, వాటి లీజుల ద్వారా జిల్లా ప్రజా పరిషత్ కు మరింత ఆదాయం వచ్చేలా జడ్ పీ టీ సీ లు పూర్తి సహకారం అందించాలన్నారు. సమావేశంలో శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలను అరికట్టేందుకు సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు విక్రయదారులపై, అధిక రేటుకు ఫెర్టిలైజర్స్ విక్రయించే వారిపై నిరంతరం దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు.

శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా పరిషత్ కు చెందిన పొలాలు, చెరువులు, స్థలాలు, దుకాణాలు, ఇతర ఆస్తులు లీజుల ధరలను పెంపొందించి జిల్లా పరిషత్ ఆదాయం పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాలు అరికట్టడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వరికపుడిశెల ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర పర్యావరణ శాఖ వద్ద అటవీ శాఖ స్థలాలకు సంబంధించి సాంకేతిక అనుమతులు మంజూరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేయాలని తెలిపారు. గుంటూరు ఛానల్ విస్తరణ, అభివద్ధికి సంబంధించి పర్చూరు మండలంలో భూసేకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని కోరారు. శాసన సభ్యులు కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు చెందిన చేపల చెరువుల లీజులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని అరోఫణ వస్తున్న పాఠశాలలను విద్యాశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి మధ్యహ్న భోజనంను పరిశీలించాలని, నిర్వహణ సక్రమంగా లేని ఏజెన్సీ లపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బొల్లాపల్లి జెడ్‌పిటిసి రామావత్ భీమ్లీ బాయ్ వరికపూడిశెల ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనమతులు తెప్పించడానికి తగిన కృషి చేయాలని కోరారు. పలువురు జెడ్‌పిటిసిలు మాట్లాడుతూ జలకళ క్రింద వ్యవసాయ బోర్లు వేయాలని, జడ్పీటీసీలకు అభివద్ధి పనులకు నిధులు కేటాయించాలని, గతంలో చేసిన పనులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని, పల్నాడు కరువు నివారణ పథకంకు సేకరించిన భూములకు పరిహారం అందించాలని, పాఠశాలలో మధ్యహ్న భోజనం విద్యార్ధులకు రుచికరంగా అందించేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో నకిలీ మిరప విత్తనాలు వలన పంటలు నష్టపోయిన రైతులకు సంబంధిత కంపెనీల నుంచి నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రత్యేకంగా బోర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో మంచినీటి పథకం మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరారు. సమావేశంలో తెలిపిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులు నివేదిక అందించాలన్నారు.

సభ్యులు తెలిపిన అంశాలపై గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని, పనుల వివరాలను అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించటం జరిగిందని, నిధులు త్వరలోనే విడుదల చేస్తారన్నారు. కల్తీ విత్తనాలు, పురుగు మందులు అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సభ్యులు తెలిపిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకొని వివరాలను తదుపరి జరిగే సమావేశానికి 15 రోజులు ముందుగానే సభ్యులకు అందించాలన్నారు. పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాదు మాట్లాడుతూ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టుకు సంబంధించి సేకరించిన భూములకు నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామని, త్వరలోనే నిధులు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు వలన మిర్చి పంటను నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పల్నాడు జిల్లాలో నకిలీ విత్తనాలు, పురుగుమందులు అరికట్టేందుకు వ్యవసాయశాఖ అధ్వర్యంలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పెదపులివర్రు గ్రామానికి చెందిన కళాతపస్వి, సీనియర్ దర్శకులు కే. విశ్వనాథ్ మతికి సభ్యులు సంతాపం ప్రకటించి సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ప్రభుత్వ విప్ జంగా కష్ణ మూర్తి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో జె మోహనరావు, బాపట్ల జిల్లా డీఆర్వో లక్ష్మీ శివ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటిస్తే కేన్సర్ దూరం

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్యేన్సర్ బాదితులు ఆరోగ్య సూత్రాలను పాటిస్తే ఆరోగ్యం గా ఉంటారని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అన్నారు. శనివారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్బంగా నాట్కో కేంద్రంలో జరిగిన అవగాహనా సదస్సు లో ఆమె మాట్లాడారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే మరణాల సంఖ్య ను తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. క్యాన్సర్ గురించి అందరికి అవగాహనా పెరగాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నాట్కో లో అత్యాధునిక పద్ధతులలో క్యాన్సర్ రోగులకు వైద్యం అందిస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ బాధితులకు సత్వరమే వైద్యం అందించడానికి కొట్లాది రూపాయలను ఖర్చు పెడుతుందని ఆమె వివరించారు. ఈ సందర్బంగా నాట్కో క్యాన్సర్ సెంటర్ లో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. క్యాన్సర్ అవగాహన ర్యాలీ ని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో నర్సింగ్ విద్యార్థినులు, చలపతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, మల్టీ విటమిన్ ఔషధాలను అందచేశారు. ముందుగా ప్రభుత్వ వైద్యశాల మహిళా ఉద్యోగులకు మమ్మోగ్రా పరీక్షలు నిర్వహించారు. అనంతరం నాట్కో క్యాన్సర్ లోగోను సూపరింటెండెంట్ ఆవిష్కరించారు. ఇటీవల నర్సింగ్ సూపరింటెండెంట్ గా విధుల్లో చేరిన ఆశా సజని ని పలువురు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరంటెండెంట్ డాక్టర్ పద్మశ్రీ, క్యాన్సర్ విభాగం హెచ్ ఓ డి దుర్గాప్రసాద్ , డాక్టర్ శివరామకష్ణ, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ వెంకట రామా రావు, నాట్కో. ట్రస్ట్ సమన్వయ కర్త అశోక్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మిర్చి వ్యాపారి కిడ్నాప్ కేసులో మరో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి వ్యాపారి నరేంద్రను కిడ్నాప్ చేసిన ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు నగరంపాలెం సిఐ హైమారావు శనివారం మీడియాకు తెలిపారు. మిర్చి యార్డులో మిర్చి వ్యాపారం చేస్తున్న వ్యాపారులు నరేంద్ర కుమార్‌కు బర్మా వెంకటరావుకు మధ్య ఆర్థిక వివాదాల నేపథ్యంలో కిడ్నాప్ జరిగిందన్నారు. బర్మా వెంకట్రావుకు నరేంద్ర కుమార్ అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాల్సి ఉన్నందున ఆ విషయంలో నరేంద్ర కుమార్ బర్మా వెంకట్రావుకు డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుండటంతో వెంకట్రావు తన అనుచరులతో కలసి కెకెఆర్ సినిమా హాలు వద్ద ఇన్నోవా కారులో కిడ్నాప్ చేసినట్టు తెలిపారు. సమాచారం అందుకున్న నగరంపాలెం పోలీసులు, సిఐ హైమారావు ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ చేసిన నరేంద్ర కుమారుని కిడ్నాపర్ల చెర నుంచి కాపాడారు. విచారణలో భాగంగా కేసులో ప్రధాన నిందితుడు బర్మా వెంకట్రావును ఈనెల 3వ తేదీన అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్టు తెలిపారు. మిగిలిన నిందితులు గుండ్రాల చిన్నబాబు, నూనె క్రాంతి కుమార్ పెండెం శ్రీనివాస్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ హైమారావు

దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -తెనాలి రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో పరస్పర దాడికి పాల్పడిన కేసులో నిందితుడిని రూరల్ పోలీసులు శనివారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరు పంచాయతీ పరిధిలోని కాజీపేటలో గత నెల 29న అన్నదమ్ములైన కాలిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు పరస్పరం దాడి చేసుకున్నారు. ఘర్షణలో భాగంగా ఇరువురి కుటుంబీకులకు గాయాలయ్యాయి.ఈ నేపథ్యంలో కాలిశెట్టి వెంకటేశ్వర్లుకు తీవ్రమైన గాయాలైన కారణంగా కాలిశెట్టి శ్రీనివాసరావును అరెస్టు చేసి సెకండ్ ఏఎంఎం కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

కుక్క దాడిలో బాలుడికి గాయాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

కుక్క దాడిలో బాలుడికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని పెనుమాక దళిత వాడలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పెనుమాకలోని దళితవాడలో బీమాల శామ్యూల్ కిరణ్ ఇంట్లో ఆడుకుంటూ రోడ్డుపైకి వచ్చిన బాలుడిపై నిమిషాల వ్యవధిలోనే కుక్క దాడి చేసింది. రెండు కనుబొమ్మలపై, చేతులకు గాయాలయ్యాయి. వెంటనే కుటుంబసభ్యులు ఆ బాలుడిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు, అతని కనుబొమ్మలపై 13 కుట్లు వేసి వైద్యం అందించారు. కంటికి ఏమైనా ఇన్‌ఫెక్షన్ వస్తుందేమోనని బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఇటీవల కుక్కల సంచారం ఎక్కువైందని, సంబంధిత అధికారులు వీటిని అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్టీఆర్, జమున జతగా నటించిన చిత్రాలపై సమీక్ష

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సహచర నటులను గౌరవించటంలో, కలిసి నటించటంలో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేసుకున్నారని డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్, తుమ్మలగుంట రమాదేవి అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్స్ హాల్లో తెనాలి ప్రాంత కథానాయిక జమునతో కలిసి ఎన్టీఆర్ నటనపై నిర్వహించిన సమీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ హార్మోనియం విద్వాంశుడు బొడ్డు వెంకట్రావ్‌తో పాటు వక్తలను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాలమల్లేశ్వరరావు, డి.భవాని, ఎం.రాఘవరావు, జి.మూర్తి, యు.ధర్మారావు, వి.శివప్రసాద్, పిటి అవధాని పాల్గొన్నారు.

పిఎం కిసాన్, రైతు భరోసా నూతన నమోదుకు ఇక్కట్లు

ప్రజాశక్తి-పెదనందిపాడు: మండలంలో పిఎం కిసాన్, వైఎస్ఆర్ రైతు భరోసాలకు సంబంధించి కొత్తగా నమోదు చేయించుకోవాల్సిన రైతులు మీసేవ కేంద్రాలలో సర్వర్లు పని చేయకపోవడం వల్ల రోజు పనులు మానుకొని వాటి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది, ప్రభుత్వం త్వరగా వివరాలు నమోదు చేయించుకోవాలని గడువు పెడుతుండడంతో రైతులలో ఆందోళన నెలకొంది, గ్రామ సచివాలయాల దగ్గర, రైతు భరోసా కేంద్రాలలో ఈ వివరాల నమోదుకు అవకాశం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలోకి మాత్రం తీసుకు రాలేదు, మీ సేవ కేంద్రాలలో గత పది రోజుల నుంచి సర్వర్లు ఓపెన్ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే సర్వర్ సమస్య పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలలో కూడా వివరాల నమోదుకు అవకాశం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కిట్స్‌లో 'కృతి' సామాజిక సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో తేజస్వీ ఫౌండేషన్, విఎస్ఆర్ ఫౌండేషన్, గుంటూరు లైబ్రేరియన్స్ ఫోరం, గౌతమ్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్, సంయుక్త ఆధ్వర్యంలో 'కృతి' స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థుల చైతన్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఆకలి తర్వాత మనిషికి అత్యవసరమైనది దుస్తులని, ఎండకి ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి తట్టుకోలేని అభాగ్యులు లక్షల మంది దేశంలో ఉన్నారని చెప్పారు. ప్రపంచంలో అనేక దేశాలతోపాటు ఉత్తర భారత దేశంలో చలికి తట్టుకోలేని లక్షల మందికి ఉన్ని దుస్తులు ఇవ్వటం ఉద్యమంగా చేస్తున్నారన్నారు. భారత దేశం స్వాతంత్ర్యం సాధించి, ఏడు దశాబ్దాలు గడిచి, అనేక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికీ తిండి, దుస్తులు, నివాసం లేని కోట్ల మందికి కృతి లాంటి సంస్థ ఆలంబన ఎంతైనా అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.వి.మల్లేశ్వర్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా కళాశాల, పాఠశాల స్థాయి విద్యార్థులకు లక్ష్యాల నిర్దేశిత కార్యక్రమాలతోపాటు, వారిలో సేవాభావం కలిగేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విద్యాబోధనతోపాటు, విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సేవాభావం, ప్రేరణ కలిగేలా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అందించేందుకు ఈ సందర్భంగా విద్యార్థులు దుస్తులు సేకరించి, ఫౌండేషన్‌కు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ హరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, లైబ్రేరియన్ షేక్.రజియా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జస్టిస్ శివరామకృష్ణ

అధిక మద్యం సేవించి ఒకరు మృతి

ప్రజాశక్తి-పెదనందిపాడు: అధికంగా మద్యం సేవించి ఒకరు మృతి చెందిన సంఘటన పెదనందిపాడు గ్రామంలోని రామలయం వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యాతగిరి దుర్గారావు(42) ప్రతిరోజులాగే ఎక్కువగా మద్యం సేవించి, మద్యం మత్తులో పడిపోయి చనిపోయి ఉన్నట్లు గ్రామ ప్రజలు గుర్తించారు. పెదనందిపాడు గ్రామ రెవెన్యూ అధికారి తుమ్మలగుంట సుధాకరరావుకి సమాచారం ఇచ్చారు. దుర్గారావు గురించి విచారించి పోస్తుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి మృతి కేసు నమోదు

ప్రజాశక్తి -సత్తెనపల్లి టౌన్ : పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని వల్లేల బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఒకరి మృతిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ యు.శోభన్ బాబు శనివారం తెలిపారు. మృతుడు పట్టణంలోని సుగాలి కాలినికి చెందిన గంగవరపు శ్రీనివాసరావు (48) కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు .నిత్యం మద్యం సేవిస్తూ వుంటాడని ఈ నేపథ్యంలో మద్యం సేవించేందుకు ఉదయాన్నే బార్ వద్దకు రాగ బార్ మూసివేసి వుండటంతో అక్కడే ఒక కుర్చీ లో కూర్చున్నాడు అని తెలిపారు . కాగా ఆ ప్రాంతానికి చెందిన కొందరు కుర్చీలో అచేతనంగా ఉన్న శ్రీనివాసరావును గుర్తించి మృతుని సొదరుడు అయిన శివరామకృష్ణకు సమాచారం ఇచ్చారు అన్నారు. తమ్ముని ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు ,భార్య వున్నారని తెలిపారు. మృతునికి వికలాంగ పెన్షన్ తీసుకుంటూన్నట్లు ఆయన తెలిపారు.

IN THE COURT OF THE ADDL"SENIOR CIVIL JUDGE. NARASARAOPET.
E.A NO :- 110/2021, IN E.P NO 23/2018, O.S NO: 92/2016.

Between:-
Reddy Nagesh Babu. .. Petition/DHR.
V/S
1) Nelluri Anjaneyulu. (Died) And
3 others .... .. Respondents.
To.
1) Abburi Aruna kumari. .. **(R3)**
w/o Srinivasa Rao, Hindu,
Aged about 36 year's.
2) Nelluri Srinivasa Rao. ..**(R4)**
S/o late Anjaneyulu, Hindu.
Aged about 32 year's.
Both Are Reseding at Pedakancharla Village, Vinukonda Mandal, Palnadu Dist.

పై నెంబర్ గల E.A లో ఇందలి DHR / Action Purchager E.P షెడ్యూల్ ఆస్థి కొరకు డెలివరి పిటిషన్ దాఖలు పర్చగా శ్రీ కోర్టు వారు మీకు notice నిమిత్తం ఎన్నిసార్లు నోటీసులు మీకు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు మీకు నోటీస్ నిమిత్తం ది. 28-02-2023 కి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10:30 గం.ని లకు మీరు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసి యున్నది. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ. 28-02-2023.
Date. 5-02-2023.

కొల్లిపల్లి భానుతేజ, కొల్లిపల్లి కిరణ్ తేజ,
DHR తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా. 522601
Cell No. 9885047505.

దావా నోటీసు
మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 436/2020

బిట్వీన్ :
సోమరౌతు సుజాత, వగైరాలు ... వాదులు
వర్సెస్
సోమరౌతు సాంబశివరావు, వగైరాలు ... ప్రతివాదులు
టు
డి1 : సోమరౌతు సాంబశివరావు,
తండ్రి : ధనేశ్వరరావు (లేటు),
డోర్ నెం.9-4-49, దయానందవీధి, తెనాలి.
డి3 : ప్రత్తి కనకదుర్గ, భర్త : దుర్గా ప్రసాద్ (లేటు),
డోర్ నెం.12-14-26/1, చిన్నావారి వీధి, తెనాలి.
డి5 : మాదల సూర్యకళ, భర్త : శ్రీనివాస్, తండ్రి : లేటు సోమరౌతు ధనేశ్వరరావు, ఆర్/ఓ, ప్లాట్ నెం.402, జయభేరి టవర్స్, నాగోల్ మెయిన్‌రోడ్డు, న్యూ నాగోల్, కొత్తపేట, ఎల్.బి.నగర్, ఉర్బాన్, రంగారెడ్డి జిల్లా.
డి6 : సోమరౌతు పద్మ : భర్త : లేటు రఘు, డోర్ నెం.12-14-26/1, చిన్నావారి వీధి, తెనాలి.

పై నెంబరు దావాలో వాదులు మీపై పార్టీషన్ కొరకు దావా దాఖలు చేసుకొని, పై కోర్టువారి నుండి అనేకసార్లు మీకు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా కోర్టు నోటీసు తెలియజేయు నిమిత్తం ది. 27-2-2023నకు వాయిదా వేసియున్నారు. అందు విషయమై మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల మీకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ, వాయిదాతేది ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియపర్చటమైనది.

వాయిదా: 27-02-2023

ఎన్.మహేశ్వరరావు,
వాదులు తరఫు అడ్వకేటు,
తెనాలి, గుంటూరు.
సెల్ : 99633 92377

IN THE COURT OF THE ADDL"SENIOR CIVIL JUDGE. NARASARAOPET.
E.A NO :- 5/2022, IN E.P NO 23/2018, O.S NO: 92/2016.

Between:-
Reddy Nagesh Babu. .... Petition/DHR.
V/S
1) Nelluri Anjaneyulu. (Died) And
4 others .... Respondents.
To.
1) Abburi Aruna kumari. .. **(R3)**
w/o Srinivasa Rao, Hindu,
Aged about 36 year's.
2) Nelluri Srinivasa Rao. ..**(R4)**
S/o late Anjaneyulu, Hindu.
Aged about 32 year's.
Both Are Reseding at Pedakancharla Village, Vinukonda Mandal, Palnadu Dist.

పై నెంబర్ గల E.A లో ఇందలి DHR / Action Purchager ప్రపోజుడ్ పార్టీగా బ్రాంచ్ మేనేజర్ తమిళనాడు మర్చంటల్ బ్యాంక్ వినుకొండ గారిని 5 వ రెస్పాండెంట్ గా E.P లో చేర్చుమని పిటిషన్ దాఖలు పర్చగా శ్రీ కోర్టు వారు మీకు notice నిమిత్తం ఎన్నిసార్లు నోటీసులు మీకు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు మీకు నోటీస్ నిమిత్తం ది. 28-02-2023 కి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10:30 గం.ని లకు మీరు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసి యున్నది. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ. 28-02-2023.
Date. 5-02-2023.

కొల్లిపల్లి భానుతేజ, కొల్లిపల్లి కిరణ్ తేజ,
DHR తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా. 522601
Cell No. 9885047505.

దావా సమన్లు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :చీరాల
OS NO: 292/2021

Between:-
మేదూరి నాగరాజు ....వాది
V/s
గోలి నవీన్‌కుమార్ ...ప్రతివాది
To
మేదూరి నాగరాజు S/o రామ పిచ్చయ్య
ఆత్మబంధువు కన్సల్టెన్సీ సర్వీసు
(ABC Services) C/o లక్ష్మీ జగన్నాథ నిలయం
గ్రౌండు ఫ్లోరు, కృష్ణా రెసిడెన్సీ ప్రక్క బజారు,
వెంకటేశ్వర ఎలాయిడ్ సిమెంటు వర్క్స్
పట్టాభిపురం ,ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు,
R.D.O office దగ్గర, గుంటూరు.

పై నంబరు దావాను వాది, తనకు రావల్సిన ప్రాంశరీ నోటు బాకీ వసూలు నిమిత్తం ప్రతివాది అయిన నీపై పై నంబరు దావాను పై తెల్పిన కోర్టులో దాఖలు చేసి, కోర్టు ద్వారా నీకు దావాసమన్లు ఎన్నిసార్లు పంపినను నీవు తీసుకొనక కావాలని కాలయాపన చేయుచున్నందున పై దావా ది 20-02-2023వ తేదీకి నీకు ఈపత్రికా ప్రకటన ద్వార దావా సమన్లు జారీ చేయుటకు ఆదేశించి ఉన్నారు. కాబట్టి పై కోర్టులో ది 20-02-2023 వ తేదీన నీవు స్వయంగాను లేక అడ్వకేటు ద్వారాను ఉదయం 10-30 నీ లకు పై కోర్టులో హాజరు కావలసినది. లేని యెడల నీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది .

ఇట్లు
బండారుపల్లి హేమంతకుమార్ బీ.కాం .బి.ఎల్
అడ్వకేట్ & నోటరీ (కేంద్ర ప్రభుత్వం)
చర్చ్ కాంపౌండ్, పేరాల, చీరాల

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
సి.యం.ఎ. 10/2017 ఐ.ఎ. 331/2021 (సెక్షన్-5 లిమిటేషన్ యాక్ట్)
ఐ.ఎ. 332/2021 (ఆర్డర్-22 రూల్-4) సి.పి.సి.
ఐ.ఎ. 333/2021 (ఆర్డర్-22 రూల్-9(2) సి.పి.సి.

బిట్వీన్ :
వేదేశన మధుమూర్తి ... పిటీషనరు (అప్పిలెంట్)
మరియు
చల్లా వీరారెడ్డి వగైరాలు ... రెస్పాండెంట్లు
టు
4వ రెస్పాండెంట్ : చల్లా శ్రీదేవి భర్త లేటు గోవిందరెడ్డి హిందువు, వయస్సు 40 సం॥లు, వ్యవసాయం.
5వ రెస్పాండెంట్ : చల్లా అనిత, తండ్రి లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు 23 సం॥లు, తల్లి సంరక్షణ.
6వ రెస్పాండెంట్: చల్లా నిఖిత, తండ్రి : లేటు గోవిందరెడ్డి, హిందువు, వయస్సు 20 సం॥లు, తల్లి సంరక్షణ.
4 నుండి 6వ రెస్పాండెంట్లు నివాసము న్యూ నల్లపాడు గ్రామము, గుంటూరు రూరల్ మండలం.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మీలో 4వ వారికి భర్తయున్నూ, 5వ వారికి తండ్రియున్నూ అయిన చల్లా గోవిందరెడ్డి వగైరాలపై సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.యస్. 89/2017 అందులో ఐ.ఎ.416/2017లో ఇంజక్షన్ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌ను కోర్టువారు డిస్మిస్ చేసినందున అందుపై సి.ఎం.ఎ 10/2017 అప్పీలు దాఖలు చేయగా సదరు అప్పీలు పెండింగ్‌లో వుండగా, మీలో 4వ వారి భర్త 5 నుండి 6 రెస్పాండెంట్స్‌కు తండ్రి అయిన గోవిందరెడ్డి చనిపోయినందున ఆయనకు వారసులుగా అప్పీలులో 4 నుండి 6 వరకు రెస్పాండెంట్స్‌గా చేర్చమని కోరుతూ పై ఐ.ఎ. నెంబర్‌న ఆలస్యము క్షమించమని అబేట్‌మెంట్‌ను రద్దు చేయమని మరియు వారస పిటీషన్‌ను దాఖలు చేయగా, మీ నోటీసు నిమిత్తం ది. 03-03-2023వ తేదీకి వాయిదా అయివున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు పిటీషన్‌పై తీర్మానం జరిపి మిమ్ము 4 నుండి 6 వరకు రెస్పాండెంట్లుగా అప్పీలులో చేర్చబడుదురని తెలుసుకొనేది.

వాయిదా : ది.03-03-2023
శ్రీ కోర్టువారి అనుమతితో
నోట్ : పేపరు ప్రకటన ద్వారా చేయు నిమిత్తం ది. 07-02-2023వ తేదీకి వాయిదా అయివున్నది.

డి.బాపయ్యచౌదరి,
పిటీషనరు, అప్పిలెంట్ తరపు అడ్వకేట్.

తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి ఆంధ్రప్రదేశ్ సర్కిల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మెట్ల రామ కృష్ణ ఎన్నికయ్యారు. ఈ నెల , 2, 3 తేదీల్లో తెనా లిలో నిర్వహించిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమా వేశాల్లో ఈ మేరకు గుంటూరు డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్న రామ కృష్ణ రాష్ట్ర సహాయ కార్య దర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ కృష్ణను పోస్టల్ ఉద్యోగులు, నాయకులు అభినందించారు. ఈ సమావేశాల్లో ఉద్యోగాలు ఎదుర్కొం టున్న పలు సమస్యలపై చర్చించి, తీర్మానాల రూపంలో అధికారులకు పంపించినట్లు రామకృష్ణ తెలిపారు.

ఘనంగా కృష్ణవేణి వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల 21వ వార్షి కోత్సవ వేడుకలు స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో శని వారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కౌన్సిలర్ షకీలా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ టి.ప్రభాకరరావు వినుకొండ మండల ఎంపిపి జయశ్రీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిపి రామతులసిరెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల డైరెక్టర్ బి.లిం గారావు, మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

దర్శకుడు కె.విశ్వనాథ్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక విశ్వసాయి జూనియర్ కాలేజ్ ఆవరణలో దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. నియోజకవర్గ బ్రాహ్మణ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో విశ్వనాథ్‌కు నివాళు లర్పించారు. సొసైటీ అధ్యక్షులు మంత్రి రాజు సత్యనారా యణ మాట్లా డుతూ సినీ, కళా రంగాలకు విశ్వనాథ్ చేసిన సేవలను కొనియాడారు. శంకరాభరణం, సాగరసంగమం వంటి అద్భుతమైన చిత్రాలను నిర్మించాడం ద్వారా భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను పునరుజ్జీవింపచేశారని కొని యాడారు. కార్య క్రమంలో జివి రమణ, పివి సురేష్, యడవల్లి శ్రీనివాస శర్మ, భాగవతుల రవికుమార్, చింతలచెరువు రఘు, ప్రముఖ చిత్రకారులు బి. ప్రసాద్, దేవలపల్లి చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, అందరి సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన జరుగు తోం దని పురపాలక శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ అన్నారు. పట్టణంలో కోట్లాది రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పను లకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. రూ.80 కోట్లతో మాచర్ల పట్టణానికి తాగునీరు అందించే బుగ్గవాగు రిజ ర్వాయర్ పైపు లైన్ పథకానికి స్థానిక అం బేద్కర్ సెం టర్‌లో పైలాన్‌ను ఆయన ఆవి ష్కరించారు. స్థానిక నెహ్రూనగర్ ఫైర్ స్టేషన్ పక్కనే రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న నీటి స్టోరేజి ట్యాంక్‌లకు మంత్రి సురేష్ శంకుస్థాపన చేశారు. ఆర్‌టిసి డిపో సమీపంలో రూ.485.70 కోట్ల వ్యయంతో మాచర్ల- దాచేపల్లి వరకు జరిగే హై వే నిర్మాణానికి, స్థానిక పుర పాలక సంఘ కార్యాలయంలో తాగునీటి రిజర్వాయర్ పక్కన రూ.1 కోటితో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సి పల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన కార్య క్రమంలో మంత్రిని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మాచర్ల అభివృద్ధికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. పురపాలక సంఘం తరఫున పట్టణ అభివృద్ధి కోసం తయారు చేసిన ప్రతిపాదనలు సుమారు

అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు సురేష్

రూ.53 కోట్లతో ఉన్నాయని, వాటిని పరి శీలించిన తర్వాత నిధుల మంజూరుకు సహకారమందిస్తామని చెప్పారు. కల ెక్టర్ శివశంకర్, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసిం హరావు, కమిషనర్ ఇవి రమణ బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి,కుర్రి సాయి మార్కోండా ెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో

'ఎమ్‌రెడ్డి' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-నరసరావుపేట

చెన్నైకు చెందిన గ్లోబల్ ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ (అభి షో అటెక్) తమ కళాశాలలో మెకా నికల్ ఇంజనీర్ చివరి సంవత్సరం విద్యా ర్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించిం దని, ఇందులో 25 మంది విద్యార్థులు పాల్గొ నగా 12 మంది ఉద్యోగాలు సాధించారని ఎఎం రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. జయ కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. మం డలంలోని పెట్లూరివారిపాలెం పరిధిలోని కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధి విద్యార్థులకు సాంకేతిక, రాతపూర్వక హెచ్ ఆర్ విభాగాలలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేశారు. ఉద్యోగులు సాధించిన విద్యార్థులకు వార్షిక వేతనం ఒక్కొక్కరికి రూ .2.70 లక్షలు చెల్లించనున్నట్లు కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన విద్యా ర్థులను కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది,విదేశాలలో ఉన్న కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి అట్లూరి శాంతి ఛాయా చిత్రం ద్వారా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి-దుర్గి

పొలంలో విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మవరంలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ధర్మవరానికి చెం దిన చిరు మామిళ్ల రామా రావు(45) ఉదయం మొక్కజొన్న పొలంలో నీళ్లు పెట్టేందుకని వెళ్లి మోటార్ స్విచ్ ఆన్ చేశాడు. ఆ సమయంలో విద్యుత్ షాక్ తగల డంతో కేకలు వేస్తూ పడిపోయాడు . పొలంలోనే ఉన్న రామరావు భార్య శ్రీదేవి, భర్త దగ్గరికు వెళ్లి చూడగా అపస్మారకస్థితిలో ఉన్నాడు. సమీపంలోని రైతులకు ఈ సమా చారం చెప్పడంతో, వాళ్లందరూ కలిసి రామా రావును ఆటోలో దుర్గి ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే రామారావు మృతి చెందినట్లు చెపా ్రరు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై వెంకటరమణ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరిం చారు. శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.వెంకటరమణ తెలిపారు. రైతు మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

రైతాంగ,కార్మిక వ్యతిరేక బడ్జెట్ : సిపిఎం

ప్రజాశక్తి-అమరావతి

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కోతల బడ్జెట్ అని సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో సిపిఎం విస్తృత సమావేశం శనివారం జరి గింది. సమావేశానికి సిపిఎం శాఖ కార్య దర్శి సయ్యద్ మోదిన్ వలి అధ్యక్షత వహిం చారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేటర్లకి అనుకూలంగా ఉం దని విమర్శించారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతోందని, ఈ రం గాన్ని కార్పొరేటర్లకు అప్పజెప్పడానికే ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, అధిక పెట్టుబడు లతో నష్టపోతున్న రైతు లు, రైతు కూలీలు అప్పులపాలై ఆత్మ హత్య లకు పాల్పడు తున్నా బిజెపి ప్రభుత్వం చూసీచూడ నట్టుగా వ్యవహరిస్తోందని దుయ్య బట్టారు. రైతులు, కౌలు రైతుల కోసం ఎలాంటి నిధులు బడ్జెట్‌లో కేటా యించ లేదని విమర్శించారు. విభజన హామీల చట్టం అమలు చేయకుండా ఆంధ్రప్రదే శ్‌కు బిజెపి ప్రభుత్వం మరోమారు ద్రోహ ం చేసిందని, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ రాజధాని నిధుల గురించిన ప్రస్తావన బడ్జెట్‌లో లేదన్నారు. ఉపాధి హామీకి నిధులు కేటాయించ కుం డా కొంత కోత విధించారని 100 రోజుల నుండి 200 రోజులు పని దినాలు పెం చాలని దేశ వ్యాప్తంగా ఉపాధి కూలీ డిమాండ్ చేస్తున్న ప్పటికీ బడ్జెట్‌లో నిధుల కోత విధించిందనే విమర్శలు వస్తున్నా యన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవే టీకరణ, ఆదాని గ్రూప్, ఎల్ఐసి, కేంద్ర బడ్జెట్ బాగుందంటూ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న వ్యాఖ్య లు మొదలైన అంశాల గురించి ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఈ పార్టీలు బిజెపికి అనుకూలంగా మాట్లాడటాన్ని ప్రజలు గుర్తిం చాలని అన్నారు. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వామపక్షాలు తీ వ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సంద ర్భంగా దర్శకుడు కె.విశ్వనాథ్ మృతికి సంతాపం తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, అమ రావతి మండల కార్యదర్శి బి. సూరిబాబు, జి.కోటేశ్వరరావు, ఎస్.రాజకుమార్, టి . కృష్ణ, షేక్ నాగుల్ మీరా, వెంకటేశ్వరరాజు, షేక్ కరిముల్లా, ఎం. సుబ్ర హ్మణ్యం, ఎం. నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' కరపత్రం విడుదల

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వ్యవసాయ కార్మిక సంఘం 'చలో ఢిల్లీ' కరపత్రాన్ని విడుదల చేసింది. స్థానిక పుతుం బాక భవన్‌లో శనివారం వ్యవసాయ కార్మిక సం ఘం నిర్వహించిన ఈ కార్ యక్రమం లో పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, జిల్లా కమిటీ ప్రచు రించిన కరపత్రాలను విడుదల చేశారు. 'కార్మిక,కర్షక ప్రజానుకూల విధానాల సాధన కోసం పోరాడదాం' అని వ్యవసాయ కార్మికులకు ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ కోరికల పత్రం, 17 డిమాండ్లతో కూడిన చార్ట్ ఆఫ్ డిమాండ్స్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఈ కరపత్రం విడుదల చేశారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరగనున్న కార్మిక,కర్షక ర్యాలీకి పల్నాడు జిల్లా నుంచి రెండు వందల మందికి పైగా వ్యవసాయ కార్మికులు హాజరుకానున్నట్లు లక్ష్మీశ్వరరెడ్డి చెప్పారు. సిఐటియు సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి ఎం.హరి పోతురాజు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జడ రాజకుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజిని పాల్గొన్నారు.

రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు, వేదికపైన పాశం రామారావు, వై నేతాజీ, ఈమని అప్పారావు, కె నళినీకాంత్

ప్రజాశక్తి-గుంటూరు :కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, ప్రజలంతా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు అన్నారు. శనివారం బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాభివద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించ లేదన్నారు. విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు నిర్మాణానికి సంభంధించిన ఊసే లేదన్నారు. కోవిడ్‌తో ఉపాధి కొల్పోయిన కార్మికులకు ఉపాధి పెంచే చర్యలు బడ్జెట్‌లో తీసుకోలేదని తెలిపారు. ఉపాధి హామీకి, వ్యవసాయ, సంక్షేమ రంగాలకు కోత విధించారన్నారు. ఈ బడ్జెట్‌కు నిరసనగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అదాని షేర్ల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బడ్జెట్‌ను సమర్ధించడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాపితంగా జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని ప్రభుత్వం మంజూరు చేసే రూ.1.80లక్షలు బేస్ మట్టానికి కూడా చాలవన్నారు. జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ పథకాలలో కొత విధించే ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఉద్యమాలు, పోరాటాలపై నిర్భంధాన్ని విధించే జి.ఓ నెం 1ను రద్దు చేయాలని, లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. భావన్నారాయణ, ఈమని అప్పారావు, ఎమ్.రవి, ఎస్.ఎస్.చెంగయ్య, కె.నళినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మూట్ పోటీలతో వృత్తిలో రాణింపు

ప్రజాశక్తి-గుంటూరు : మూట్ కోర్టు పోటీల వల్ల న్యాయవృత్తిలో చక్కగా రాణించగలుగుతారని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ సభ్యులు ఏ.రామిరెడ్డి అన్నారు. జాగర్లమూడి చంద్రమౌళి న్యాయకళాశాల మూట్ సొసైటీ ఆధ్వర్యంలో రెండ్రోజులుగా జరుగుతున్న మూట్ కోర్టు పోటీలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు జేసీ న్యాయ కళాశాలలో నిర్వహించటంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెకెసి కాలేజీ కార్యదర్శి జాగర్లమూడి మురళీ మోహన్, న్యాయకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉస్మానియా యూనివర్సిటీ పిజి లా కాలేజి టీం మొదటి బహుమతి, కొచ్చిన్ యూనివర్సిటీ లీగల్ స్టడీస్ టీం ద్వితీయ బహుమతిని సాధించింది. న్యాయనిర్ణేతలుగా జయశ్రీ, తిప్పారెడ్డి, బి.నరేష్, సాంబశివరావు, యాజమాన్య సభ్యులు కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 2,3 తేదీలలో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పట్టణంలో అండర్ 17, అండర్ 19 రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాలుర, బాలికల పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మంగళగిరి ఫిట్ జోన్‌కు చెందిన ఐదుగురు బంగారు, సిల్వర్ పతకాలు సాధించినట్లుగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి పుల్లేశ్వరరావు శనివారం మంగళగిరిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలిపారు. ఈ ఐదుగురు షేక్ సంధాని వద్ద కోచింగ్ తీసుకున్నట్లుగా తెలిపారు. అండర్ 17 ఈ భాగంలో జి హేమ వర్ధన్ 59 కేజీలు విభాగంలో 400 కేజీల బరువు నెత్తి బంగారు పతకం, స్ట్రాంగ్ బాయ్ టైటిల్ సాధించినట్లుగా తెలిపారు. జి గణేష్ 83 కేజీల భాగంలో 392.5 కేజీల బరువు నెత్తి బంగారు పతకం, షేక్ ఇర్ఫాన్ 93 కేజీలు భాగంలో 435 కేజీలు బరువు నెత్తి బంగారు పతకం సాధించినట్లుగా తెలిపారు. అండర్ 19 విభాగంలో జి శివ వీరయ్య 66 కేజీలు విభాగంలో 425 కేజీలు బరువు నెత్తి సిల్వర్ పథకం సాధించినట్లుగా తెలిపారు. బాలికల విభాగంలో షేక్ సబీనా 84 కేజీల భాగంలో 395 కేజీల బరువు నెత్తి గోల్డ్ మెడల్ సాధించినట్లుగా తెలిపారు. పథకాలు సాధించిన వారిని అభినందించినట్లుగా తెలిపారు.

ఆర్‌విఆర్ ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ స్టేట్ స్ట్రీట్ హెచ్‌సిఎల్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల ఎంబిఎ విద్యార్థులు 8 మంది ఎంపికయ్యారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయా విద్యార్థులను శనివారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇటీవల వివిధ కంపెనీల ప్రాంగణ ఎంపికల్లో 121 మంది భారీ ప్యాకేజిలతో ఎంపికయ్యారని, వీరితో ఇప్పటి వరకూ ఉద్యోగాలు సాధించిన వారి సంఖ్య 1037కి చేరిందన్నారు.ఎంబిఎ విద్యార్థులు ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రస్తుత, భవిష్యత్‌లో కంపెనీల అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను తీసుకొచ్చి, వాటిని నిపుణులైన అధ్యాపక బృందంచే బోధనను అందిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీని వాసరావు, మేనేజ్ మెంట్ సైన్స్ విభాగాధి పతి డాక్టర్ తూళ్లూరి శ్రీకృష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు సిహెచ్. శ్రీని వాసరావు వారిని అభి నందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపల్ తదితరులు

నర్సులపై బాలకృష్ణ వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నర్సులపై అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వచ్ఛంద ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మీడియాతో మాట్లాడారు. ఆన్‌స్టాపబుల్ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ గతంలో ఆయనకు వైద్య సేవలు అందించిన ఒక నర్స్ పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం నర్సింగ్ వ్యవస్థనే కించపరిచే విధంగా ఉందని అన్నారు. కరోనా సమయంలో రోగుల రక్షణ కోసం తమ ప్రాణాలను అడ్డుగా పెట్టి కరోనా మహమ్మారి నుండి ప్రపంచాన్ని కాపాడింది నర్సులే అన్నారు. అటువంటి నర్సులను నోటికి వచ్చి నట్టు మాట్లాడితే సహించేది లేదన్నారు.



సంచార పశు ఆరోగ్య సేవా వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి :పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలానికి చెందిన డాక్టరు వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాన్నిఎమ్మెల్యే నంబూరు శంకర రావు, ఎడి కె.వెంకటరామయ్య తో కలిసి శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులకు అత్యవసర సేవల నిమిత్తం ఈ వాహనాలు , 1962 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వాహనంలో పశు వైద్యులు, వైద్య సహాయకుడు అందుబాటులో ఉంటారన్నారు. హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యంతో పశువులను వాహనంలోకి ఎక్కించి చికిత్స చేసే సౌకర్యం ఉందన్నారు. ఎడి డాక్టర్ శివ సారధిబాబు, విఎఎస్ డాక్టర్లు టి.ప్రభావతి, బి.పూర్ణచరణ్, సిహెచ్ మల్లయ్య, ఎహెచ్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ మహిళా రైతు కూలీకి పరామర్శ

ప్రజాశక్తి-నూజెండ్ల : మండల కేంద్రం నూజెండ్లలో శుక్రవారం జరిగిన విద్యుత్ ఘటన లో గాయపడ్డ మహిళా రైతు కూలీ కాటం శేషారత్నంను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానా యుడు పరామర్శిం చారు. శనివారం వినుకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికి త్స పొందుతున్న ఆమెను కలిశారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచిం చారు.

మాచర్ల-నల్గొండ రైలు మార్గానికి రూ వెయ్యి కేటయింపుపై నిరసన

ప్రజాశక్తి-మాచర్ల:మాచర్ల-నల్గొండ 92 కిలోమీటర్ల రైలు మార్గానికి కేంద్ర బడ్జెట్‌లో వెయ్యి రూపా యలు కేటాయించడంపై ఈ ప్రాంత ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దల కలగా ఉన్న ఈ రైలు మార్గం కలగానే మిగిలిపోతుందేమోననే అనుమానాలు వ్యక్తం చేస్తునారు. ఈ రైలు మార్గం పూర్తి కావాలని ఎప్పటి నుండో ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతి ఏడాది కేంద్రం తన రైల్వే బడ్జెట్‌లో అరకొర నిధులను నామ మాత్రంగా కేటాయిస్తుండటంపై తీవ్ర నిరాశ చెందుతున్నారు. మాచర్ల-నల్గొండ రైలు మార్గాన్ని పూర్తి చేయాలని, ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఈ రైలు మార్గం కోసం స్థానిక నాయకులు, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నరసరావుపేట

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకుమ ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. నరసరావుపేటలో ఈ నెల 6వ తేదీన లబ్ధి దారులందరితో కలిసి జరిగే ధర్నాలో లబ్ధిదారులందరూ పాల్గొని విజయవంతం చేయా లని అజయ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ 22 న విజయవాడలో నిర్వహించ నున్న మహా ధర్నా లో పల్నాడు జిల్లా నుండి వేలాదిగా లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వినుకొండలో ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు.

వైసిపి మహిళా నాయకురాలిపై ఫిర్యాదు

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో వైసిపి మహిళా నాయకురాలు సంపూర్ణ పార్వతిపై శనివారం ఆదే పార్టీకి చెందిన నాయకులు ఫిర్యాదు చేశారు. తాడేపల్లి మాజీ ఎంపి పితో పాటు ఆ పార్టీ మాజీ కౌన్సిలర్లు కాళి వెంకటేశ్వరరావు , ఎండి గోరెబాబు , మాచర్ల అబ్బు తదితరులపై అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్వతిపై తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. తాడేపల్లి సిఐ శేషగిరిరావు విచారణ చేపట్టారు.

11న మెగా జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-వినుకొండ

ఈ నెల 11వ తేదీన స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మెగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్ అదాలతలో రాజీ పడదగిన సివిల్ వివాదాలు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మనోవర్తి వివాదాలు, బ్యాంకు వివాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ మూర్తి సూచించార. స్వల్ప వివాదాలతో పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని, డబ్బు, సమయం, వృథా కాకుండా చూసుకోవాలని సూచించారు. తమ కేసులను రాజీ మార్గంలో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించదలచిన వారు నేరుగా స్థానికం మండల న్యాయ కోర్టు భవనంలో సంప్రదించాలని సేవాధికార సంస్థ జూనియర్ సివిల్ జడ్జి తెలిపారు.

ఎపిఆర్‌జెసికు సామగ్రి వితరణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ఆంధ్రప్రదేశ్ రెసి డెన్షియల్ జూనియర్ కళాశాల లో 1985- 87 బ్యాచ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిఎస్‌టి కమిషనర్ రవికిరణ్ ఆధ్వర్యంలో శనివారం 3 లక్షల 50 వేల రూపాయలు విలువ కలిగిన సామాగ్రిని కళాశాల ప్రిన్సిపాల్ రంగాచారికి అందజేశారు. వీటిలో సోలార్ ల్యాంప్‌లు, జనరేటర్, స్పోర్ట్స్ మెటీరియల్, మ్యూజికల్ బ్యాండ్ సిస్టం, ఎన్ ఎస్ఎస్ యూనిట్ పరికరాలను అందజేశారు. ఇటీవల కళాశాల ను సందర్శించిన పూర్వ విద్యార్థులు కళాశాల అవసరాలను గుర్తించి విద్యార్థు లకు చేయూతనివ్వడంపై ప్రిన్సిపాల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థి రమేష్‌నాయుడు, అధ్యాపకుల హేమాంబరరెడ్డి, శరత్‌బాబు, వేణుగోపాల్, సరోజిని, సుబ్బారెడ్డి, రాజశేఖర్, లింగేశ్వరరావు, జగదీష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఈపూరు : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,రాష్ట్ర ఉద్యోగ కల్పన,వ్యవస్థాపక అభివృద్ధి ఆధ్వర్యంలో ప్రముఖ ఇంజనీరింగ్ కంపెనీలో హెచ్ ఆర్ కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు (20 ఖాళీలు),కేం బ్రిడ్జి కళాశాలలో అధ్యాపక పోస్టుల(20 ఖాళీలు) భర్తీకి నిరుద్యోగ యువతీయువకుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఈ మేరకు డిఆర్‌డిఎ ఏరియా కోఆర్డినేటర్ హనుమాన్ నాయక్ శనివారం తెలిపారు. ఆసక్తిగల యువతీయువకులు ఈ నెల 7 న సంబంధిత సర్టిఫికెట్లు,జిరాక్స్ తీసుకొని గుంటూరులోని ఎటి అగ్రహారంలో ఉన్న సీడాప్ కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

ఫలించిన ఎంపి కృషి

నేటి నుండి వైజాగ్- ఢిల్లీ,ముంబైకు విమాన సర్వీసులు

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు కృషి ఎట్టకేలకు ఫలించింది. వైజాగ్ నుండి ఢిల్లీ, ముంబైకు నేరుగా విమాన సర్వీసులు శనివారం నుంచి ప్రారంభమయ్యాయని నరసరావుపేట పార్లమెంట్ కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 5 విమానాశ్రయాలు ఉండగా విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాల నుండి దేశంలోని ముఖ్య పట్టణాలకు నేరుగా విమాన సర్వీసులు లేవు. ప్రపంచంలోనే అధిక సంఖ్యలో భక్తులు వచ్చే పుణ్యక్షేత్రమైన తిరుపతి పట్టణానికి కూడా నేరుగా విమాన సర్వీసులు ఇతర రాష్ట్రాల నుండి లేవని, విమాన సర్వీసులు కల్పించాలని గత ఏడాది మార్చిలో ఎంపి పార్లమెంట్ లో కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ విమాన సర్వీసులపై కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం నుంచి సర్వీసులకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

జగన్ పర్యటనలు రాష్ట్ర అభివృద్ధి కోసం కాదు: ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి ఉపయోగకరమైందిగా లేదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ చేత కానితనం వల్ల రాష్టానికి అన్యాయం జరిగిందని మండి పడ్డారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రు లతో మాట్లాడే జగన్, రాష్ట్రానికి నిధులు సాధించడంలో ఎందుకు విఫలమయ్యారో ఆయన, వైసిపి ఎంపిలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి పేరిట ఢిల్లీ పర్యటనలు చేస్తోంది తన అనుయాయుల కేసుల మాఫీ కోసమేనని జగన్‌పై విమర్శలు చేశారు.ఇప్పటికైనా వైసిపి నాయకులు ప్రజా ఆగ్రహానికి గురికాకముందే కళ్ళు తెరవాలని పుల్లారావు హెచ్చరించారు.

బాలకోటిరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా ఎస్పి వైఫల్యం,ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రోదల్భంతోనే టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డిపై హత్యాయత్నం జరిగిందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆరోపించారు.తుపాకీ కాల్పు ల ఘటనలో తీవ్రంగా గాయడి పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలకోటిరెడ్డిని శనివారం వారు పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బాలకోటిరెడ్డిపై మొదటిసారి దాడి జరిగినపుడు జిల్లా ఎస్పీని, కలెక్టర్ ను కలిసి వారి కుటుంబసభ్యులు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హస్తం లేకుండా ఏ విధంగా జైల్లో వెంకటేశ్వరరెడ్డికి అన్ని సౌకర్యాలు కల్పించారని ప్రశ్నించారు. పమ్మి వెంకటేశ్వర రెడ్డిపై ఎందుకు రౌడీషీట్ ఓపెన్ చేయలేదన్నారు. బాల కోటిరెడ్డికి పోలీసులు రక్షణ కల్పించకపోవడం అన్యాయ మన్నారు. పట్టణంలోనూ ఇబ్రహీం హత్యకు అధికార పార్టీ నాయకులే కారణమని ఆరోపించారు. బాలకోటిరెడ్డి హత్యాయత్నానికి రెండు రోజుల ముందు అలవాలలో అధికార పార్టీ నాయకులు పర్యటించారని,కుట్ర పన్నారని ఆరోపించారు.

'మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం'

టిడ్కో లబ్ధిదారులకు అన్యాయం జరిగితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి బాద్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి వద్ద నిరసన తెలిపి డి.ఈ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ టిడిపి హయాంలో నిర్మిం చిన గహాలకు లబ్ధిదారులు రూ.50 వేల డీడీని అందజేయడం జరిగిందన్నారు. దీనిలో తిరిగి రూ.25 వేలు వెనక్కి ఇవ్వాలని కేంద్రం సూచన చేసిందన్నారు.తమ పార్టీ హయాంలోనే టిడ్కో ఇళ్లను 80 శాతం పూర్తి చేసామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం కొందరు లబ్ధిదారుల పేర్లను తొలగించడంతో వారికి అన్యాయం జరిగిం దన్నారు.



ఇళ్ళులేని నిరుపేదలు ఎంతో మంది వాటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అవినీతిలో మునిగితేలుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరిచి అమ్మఒడి వంటి పథకాలతో పాటు టిడ్కో ఇళ్ళను ఉగాది నాటికి ఇవ్వాలన్నారు.లేకుంటే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

'తుపాకీ కల్చర్ తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదే'

ప్రజాశక్తి-నరసరావుపేట

నియోజకవర్గంలో తుపాకీ కల్చర్ తెచ్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యేకు దక్కుతుందని టిడిపి నియోజకవర్గ బాద్యులు



డాక్టర్ చదలవాడ అన్నారు. పట్టణంలోని రామిరెడ్డిపేట 24 వార్డులో శనివారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించారు. ఇంటిం టికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన టిడిపి లీగల్ సెల్ నాయకులు రావిళ్ళ లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరాచక పాలనకు ముగింపు పలకాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడిందన్నారు. గ్రామాలలో తుపాకులు వాడకంతో నియోజకవర్గ పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు తొలగించి సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నారన్నారు. వార్డు టిడిపి నాయకులు రావిళ్ళ పెద్ద నాగేశ్వరరావు, దొడ్ల పరమేశ్వరరావు, ఇన్నమూరి శ్రీనివాసరావు, బిక్కి నాగేశ్వరరావు, సాదినేని శ్రీనివాసరావు, దారపనేని చెన్నారావు, బెల్లం కృష్ణ, జానీ, నజీర్, శంకర్, అడుసుమల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్య ప్రజలకు మోయలేని భారాన్ని మోపి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. శనివారం బొల్లాపల్లి మండలంలోని ముందుగా ఘాటి తండా, నెహ్రూ నగర్ తండా, గ్రామాల్లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జివి హాజరై ఇంటింటికి తిరిగి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు.

చిన్నారికి ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ బాల బ్రహ్మాచారి

ఫిజియోథెరపీ చిన్నారులకు వరం

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

శారీరక వైకల్యాలు కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ ఒక వరమని మండల విద్యాశాఖాధికారి బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఉన్న భవిత సెంటర్లో సమగ్ర శిక్ష అభయాన్‌వారు ఏర్పాటు చేసిన ఉచిత ఫిజియోథెరపీ శిబిరంలో పలువురు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ విశిష్ట వైద్య సేవారత్న పురస్కార గ్రహీత డాక్టర్ ఎస్. బాలబ్రహ్మాచారి మాట్లాడుతూ బిడ్డలు పుట్టిన దగ్గర నుండి 21 సంవత్సరంలోపు పిల్లలలో శారీరక వైకల్యాలు గుర్తించి వారికి శాస్త్రీయ పద్ధతిలో ఫిజియోథెరపీ చికిత్స చేయడం వలన వారిని తోటి పిల్లలతో సమానంగా ఎదిగే విధంగా తయారుచేసి వారిని సమాజంలో ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు ఉపయోగం కలుగుతుందని అన్నారు.ఐఈఆర్ పి.పూర్ణచంద్రావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు పూర్తి సమాచారానికి తమ భవిత సెంటర్లో సంప్రదించాలన్నారు

నేడు మారథాన్ రన్

ప్రజాశక్తి-తెనాలి

రూరల్ గ్రామం కొలకలూరులో డాక్టర్ యడ్ల కాశిప్రసాద్ స్మారకంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించే రన్‌లో జిఎస్‌టి డిప్యూటి కమిషనర్ (తెలంగాణా) యడ్ల శ్రీలీల, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి(నెల్లూరు) యడ్ల శ్రీచందన ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని, శారీరక వ్యాయామానికి ఉపకరించే వాక్‌లో ప్రజలు విశేషంగా పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి పనులను పరిశీలన

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి కొండపైన గండాలయ్య స్వామి గుడి వద్ద దాతల సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ కొండపైన ఉద్యానవనాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ రామకోటిరెడ్డి, దాతలు ఆడిటర్ దామర్ల వెంకట నరసింహం, డి భవన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాత మంగళగిరి అంజుమన్ స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

బుక్ లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

మహాశివరాత్రి బుక్లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మంగళగిరి:పట్నంలోని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం మహాశివరాత్రికి సంబంధించిన బుక్‌లెట్‌ను, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఆలయ ఇన్చార్జ్ ఈవో ఏ రామకోటిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యం

సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యాదికారిణి డాక్టర్ పి. అనూష

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్: కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమౌతుందని హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పి. అనూష తెలిపారు. శనివారం ఆత్మకూరు గణపతి నగర్ డాక్టర్ వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలలో రొమ్ము కేన్సర్, సర్వేకల్ కేన్సర్ ఎక్కువగా వస్తూ ఉంటాయని, 45 సంవత్సరాలు పైబడిన మహిళలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కేన్సర్ అనగానే భయపడాల్సిన అవసరం లేదని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే క్యాన్సర్‌ను కూడా నిర్మూలించ వచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలను పాటిస్తూ, క్రమ పద్ధతి అయిన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఏఎన్‌ఎంలు ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి వీటీజేయం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గొడవర్తి నాగేశ్వరరావు తెలిపారు. 3 నెలల కాల పరిమితిలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, 2 నెలల కాల పరిమితితో ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలో ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ జిరాక్స్‌తో ఈనెల 11వ తేదీ లోపు ప్రిన్సిపల్ వీటీజేయం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కళాశాల సెల్ నెంబర్ 9705618919లో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘ పరిధిలో కాళీగా ఉన్న వార్డు వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు కమిషనర్ ఎం.జస్వంతరావు శనివారం తెలిపారు. అర్హులు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 6 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని, దరఖాస్తుకు ఈనెల 9 చివరితేదీగా చెప్పారు. అభ్యర్థులు 31 జనవరి 2023 నాటకి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలని, పదోతరగతి పాసై ఉండాలని, నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పదోతేదీన దరఖాస్తులను పరిశీలించి, 14, 15 తేదీల్లో సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైన వారి జాబితా 17న ప్రకటించి, అదేరోజున విధులు కేటాయిస్తామన్నారు.

ఆయుష్మాన్ భారత్ పై సమీక్ష సమావేశం

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో అయుష్మాన్ భారత్ పై సమీక్షా సమావేశం శనివారం జరిగింది. జిల్లా స్థాయి సాంకేతిక అధికారుల చే "అయుష్మాన్ భారత్" సర్వే, యాప్‌లో సాంకేతిక విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కమీషనర్ కె.హేమ మాలిని, గుంటూరు వైఎస్ఆర్ – ఆరోగ్యశ్రీ టీం లీడర్లు కె. కిషోర్, పి. రాజేశ్వరి, తాడేపల్లి ఆరోగ్య మిత్ర కె. సూర్య నారాయణ, అడ్మిన్ సెక్రటరీలు, వార్డ్ హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

కరపత్రాలను పంచుతున్న కాంగ్రెస్ నాయకులు

రెండో రోజు కాగ్రెస్ పాదయాత్ర

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలో రెండో రోజు శనివారం కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగింది. స్థానిక సాయిబాబా గుడి సెంటర్, సలాం హోటల్ సెంటర్, పొత్తూరు, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో పాదయాత్ర నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌కె సలీం, దర్శనపు సామ్యేలు ,రామ్మూర్తి, కృష్ణ చౌదరి,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని, వాటికి దూరంగా ఉండాలని కెఎల్ డీఎమ్డ్ పార్మసీ ఆచార్యులు డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు తెలిపారు. శనివారం కెఎల్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో వడ్డేశ్వరంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్మహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. విధ్యార్ధి వ్యవహారాల డీన్ డాక్టర్ సిహెచ్.హనుమంతరావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో వచ్చే మార్పులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సహాయ ఆచార్యులు డాక్టర్ సుప్రియ వివరించారు. చెడు ఆలవాట్లు పొగ త్రాగటంతో ప్రారంభమై మద్యం, గంజాయి ఇలా తీవ్రమైన మత్తు పదార్థాల వైపు తీసుకెళ్లి జీవితాలను నాశనం చేస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జగదీష్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి. సాయి విజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూతు రమ్య అభినందించగా పి. సురేష్, విజి కష్ణమూర్తి, జి. చంద్రశేఖర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ప్రధానో పాధ్యాయులు జి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుప్రియ

అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి

ప్రధాన కార్యదర్శి వినోద్ బాబు

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -మేడికొండూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మేడికొండూరు మండలం నూతన కమిటీని శనివారం విద్యా వనరుల కేంద్రంలో జరిగిన మహాసభలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి యు.గంగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి ఎం.గోవిందయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా బి. శ్రీనివాసరావు స్కూల్ అసిస్టెంట్ ఎంపీయుపి స్కూల్ డోకిపర్రు, అధ్యక్షులుగా టీ. సూర్య ప్రకాశ్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ మేడికొండూరు, మహిళా అధ్యక్షురాలుగా ఎన్ అరుణ ఎస్‌జిటి, ఎంపీపీ ఎస్ సిరిపురం, సహ అధ్యక్షులుగా పి.మరియన్న ఎస్ జిటి ఎంపీపీ ఎస్ భీమినేని వారి పాలెం, ప్రధాన కార్యదర్శిగా వి.వినోద్ బాబు ఎస్‌జిటి, ఎంపీపీ ఎస్ సరిపూడి, ఆర్థిక కార్యదర్శిగా పి బాలసుబ్రహ్మణ్యం స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ మేడికొండూరులు ఎన్నికైయ్యారు. . ఈ కార్యక్రమంలో రామయ్య, బైరాగి, శ్రీనివాసరావు, శివ పూర్ణయ్య పలువురు మండల ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు రూ.50 ఆర్థిక సాయం

ప్రజాశకి- మంగళగిరి :అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వాలంటీర్‌కు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి శనివారం స్థానిక కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం 3వ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న మంగళగిరి మండలం కృష్ణాయపాలెంకు చెందిన ఈపూరి దేవదానం గత కొంతకాలంగా కామెర్ల వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో తోటి వాలంటీర్లు విషయాన్ని శనివారం నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ఆయనను కలిసి వాలంటీర్ దేవదానం ఆరోగ్య పరిస్థితిని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే వాలంటీర్ దేవదానం వైద్య ఖర్చులు నిమిత్తం రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

రేపు కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవులూరులో టిడ్కో గృహాలను సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు కనీసంరూ. 5లక్షలు ఇవ్వాలని, సిమెంటు, ఇనుము, ఇసుక, ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె. కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, నవులూరు జానీ, వెంకటేశ్వరరావు,ప్రకాష్, జోషి, పాల్గొన్నారు.

నేడు బూరగ సరస్వతి సంస్మరణ సభ

ప్రజాశక్తి-తాడేపల్లి

సిపిఎం పట్టణ నాయకులు, ఐద్వా పట్టణ మాజీ అధ్యక్షురాలు బూరగ సరస్వతి సంస్మరణసభ ఆది వారం ఉదయం పదకొండు గంటలకు ప్రకాష్‌నగర్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కమిటీ ఒక ప్రకటనలో తెలి పింది. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, స్థానిక నాయకులు పాల్గొంటారని పేర్కొంది.

రైఫిల్ షూటింగ్‌లో కెఎల్ విద్యార్థి ముఖేష్‌కు స్వర్ణం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నేలవల్లి ముఖేష్ రైఫిల్ షూటింగ్‌లో మరో బంగారు పతకాన్ని సాధించినట్లు కెఎల్ వర్సిటీ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 30 నుండి ఈ నెల 6వరకు మధ్యప్రదేశ్ భోపాల్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ క్రీడల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీలో ముఖేష్ బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కెఎల్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, డాక్టర్ సుజాత తదితరులు ముఖేష్ ను అభినందించారు.